# రాష్ట్రపతి కోటె ద ఈవోయిరే పర్యటన (జూన్ 14-15, 2016)

జూన్ 6, 2016

1. రిపబ్లిక్ ఆఫ్ ద కోటె ద ఈవోయిరే రాష్ట్రపతి హిస్ ఎక్సెలెంసి Mr. అలసానే క్వాత్తర ఆహ్వానం మేరకు, గౌరవనీయులైన భారత రాష్ట్రపతి శ్రీ ప్రణబ్ ముఖర్జి రిపబ్లిక్ ఆఫ్ కోటె ద ఈవోయిరే కు 14-15 జూన్, 2016 లలో అధికార పర్యటన పై వెళ్లనున్నారు. రెండు దేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడిన తరువాత భారత్ నుండి ఇది మొట్ట మొదటి ఉన్నత స్థాయి పర్యటన. గౌరవనీయులైన రాష్ట్రపతి తో పాటు ఒక MoS, నలుగురు పార్లమెంట్ సభ్యులు, ఉన్నతాధికారులు మరియు పాత్రికేయుల బృందం వెళ్తుంది.

2. భారత్ మరియు కోటె ద ఈవోయిరే ల మధ్య ప్రజాస్వామ్య, అభ్యవృద్ధి మరియు సెక్యులరిజం సహజ విలువలు పంచుకున్న స్నేహపూర్వక మరియు దగ్గరి బంధాలు వున్నాయి. పరస్పర గౌరవం మరియు అనేక ద్వైపాక్షిక మరియు బహుపాక్షిక అంశాలపై అవగాహన తో కూడిన ద్వైపాక్షిక బంధాలు వున్నాయి. భారత్ మరియు కోటె ద ఈవోయిరే ల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 2010-11 లో US$ 344.99 మిలియన్ల నుండి 2014-15 లో US $ 841.85 మిలియన్లకు పెరిగింది. సొత్-సొత్ కోపరేషన్ వేదిక క్రింద, పబ్లిక్ రవాణా సౌకర్యాలు, గ్రామీణ విద్యుతీకరణ, బియ్యం ఉత్పత్తి లో స్వీయ-సమృద్ధి , జీడిపప్పు ప్రొసెసింగ్, వెజిటబుల్ ఆయిల్ ప్రొసెసింగ్, కొబ్బరి పీచు ప్రొసెసింగ్, ఫిషెరీస్ ప్రొసెసింగ్ వగైరా మరియు మహాత్మా గాంధీ IT & బయో టెక్నాలజి పార్క్ వంటి అనేక అభివృద్ధి ప్రొజెక్టుల కొరకు భారత్ కోటె ద ఈవోయిరే కు US$ 156.3మిలియన్ల లైన్ ఆఫ్ క్రెడిట్ అందచేసింది.

3. గౌరవనీయులైన రాష్ట్రపతి ని రిపబ్లిక్ ఆఫ్ ద కోటె ద ఈవోయిరే రాష్ట్రపతి HE Mr. అలసానే క్వాత్తర స్వాగతిస్తారు. రాష్ట్రపతి రిపబ్లిక్ ఆఫ్ ద కోటె ద ఈవోయిరే రాష్ట్రపతి తో

ఏకాంత సమావేశము జరుపుతారు తరువాత డెలిగేషన్ స్థాయి చర్చలు జరుగుతాయి. గౌరవనీయులైన రాష్ట్రపతికి, ఆ దేశములో అతి ఉన్నతమైన, రిపబ్లిక్ ఆఫ్ ద కోటె ద ఈవోయిరే నేషనల్ ఆర్డర్ పతాకం, ప్రదానం చేస్తారు మరియు అబిడ్జాన్ సిటి కి తాళాన్ని అందచేస్తారు.

4. అబిడ్జాన్ లో EXIM బాంక్ ప్రతినిధి/ప్రాంతీయ ఆరంభానికి సంబంధించిన అంగీకారం కూడా ఇద్దరు రాష్ట్రపతుల సమక్షములో అందచేస్తారు. గౌరవనీయులైన రాష్ట్రపతి ఒక సంయుక్త వాణిజ్య ఫోరం ను ఉద్దేశించి ప్రసంగిస్తారు మరియు భారత నాగరికులతో ముఖాముఖీ జరుపుతారు.

5. గౌరవనీయులైన రాష్ట్రపతి నమీబియా కు 15 జున్, 2016 న బయలుదేరతారు.

న్యూ ఢిల్లీ
జున్ 6, 2016